క్లుప్తంగా

ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగేలా చర్యలు



మోపాల్: ప్రభుత్వం ఏర్పాటుచేయనున్న కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగేలా చర్యలు పకడ్బందీగా చేపడుతున్నామని బాడ్సి సొసైటీ చైర్మన్ నిమ్మల మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని బాడ్సి సొసైటీ కార్యాలయంలో చైర్మన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈసందర్భంగా యాసంగితోపాటు వానాకాలం సీజన్ బోనస్ ఇవ్వాలని, రైతులందరికీ రూ.2లక్షల వరకు రుణమాఫీ వర్తింపజేయాలని, రైతులకు హమాలీ డబ్బులు చెల్లించాలని మహాజన సభ తీర్మానించింది. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ రాజకిషన్, సీఈవో నర్సయ్య, డైరెక్టర్లు ముప్ప శ్రీనివాస్‌రెడ్డి, పృథ్వీరాజ్, రైతులు మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి మాతృ వియోగం



లక్ష్మీనర్సమ్మ (ఫైల్)

నిజామాబాద్ రూరల్: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికి మాతృ వియోగం కలిగింది. ఎమ్మెల్యే మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ (94) సోమవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే నివాసంలోనే తుదిశ్వాస విడిచారు. జిల్లాకేంద్రంలోని గూపన్‌పల్లి వైకుంఠధామంలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ వైద్య శిబిరం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని వినాయక్ నగర్ యూపీఎస్సీలో సోమవారం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ వైద్య శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో అంజన ప్రారంభించారు. 160 మందికి వైద్యసేవలు అందించారు. డాక్టర్ తుకారాం రాథోడ్, మానసిక వ్యాధి నిపుణులు రవితేజ ,డాక్టర్ శ్రీజ ,హెచ్‌ఈవో వెంకట రవి, పీహెచ్‌ఎన్ సుకన్య, సీఈవో ఆనంద్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

లొంక రాజగోపురానికి విరాళం అందజేత



సిరికొండ: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవక్షేత్రం లొంక రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్మించ తలపెట్టిన త్రితల రాజగోపురానికి సిరికొండకు చెందిన దువ్వూరి మహేష్‌రెడ్డి, నాగరాణి దంపతులు రూ. పది వేల విరాళం అందజేశారు. మండల కేంద్రంలో గల ఉపాలయంలో దాత నగదును ఆలయ కమిటీ సభ్యులకు సోమవారం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు బడాల సంతోష్, గ్యామ శోభన్, గణేష్‌గౌడ్, శేఖర్, రాజన్న గణేష్, హేమంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

చోరీలు అరికట్టాలని వినతి

ఖలీల్ వాడి: నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బాబాన్ సాహెబ్ పహాడ్‌లో చోరీలు అరికట్టాలని అదనపు డీసీపీ బస్వారెడ్డికి సోమవారం మైనారిటీ నాయకులు సుమీర్ అహ్మద్, ఎండీ అక్తర్ ఖాన్ లు సోమవారం వినతిపత్రం అందజేశారు. దొంగల బెడద నుంచి కాపాడాలని అదనపు డీసీపీని కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	1,21,000	వెండి(కిలో)	1,53,000
22 క్యారెట్స్	1,11,740		- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	40	80	దోసకాయ	30	60
దొండకాయ	40	80	ఆలుగడ్డ	30	60
బీర్నీసుకాయ	40	80	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	80	గోబిపువ్వు	40	80
వంకాయ	40	80	బీట్‌రూట్	40	80
పాలకూర	80	160	కరివేపాకు	40	80
మెంతికూర	80	160	చామగడ్డ	30	60
కొత్తిమీర	80	160	చిక్కుడుకాయ	50	100
పుదీనా	50	100	గోరుచిక్కుడు	50	90
క్యాప్సికం	50	100			-సుభాష్‌నగర్



తూంపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సారంగాపూర్‌లో ..



సుద్దపల్లిలో..



సాంపల్లిలో ....

పోయిరావమ్మా గౌరమ్మ

- ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుక
- ఉత్సాహంగా గడిపిన మహిళలు

సిరికొండ/నిజామాబాద్ రూరల్/డిచ్‌పల్లి/సుభాష్ నగర్/ధర్పల్లి/నిజామాబాద్ అర్బన్/జక్రాన్‌పల్లి: నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలతో పండుగ జరుపుకున్నారు.ఆయా గ్రామాల శివారుల్లో గల చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు గౌరీ దేవిని కీర్తిస్తూ పాటలు పాడారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకుని ముత్తైదువుల ఆశీర్వాదాలను అందుకున్నారు.



కన్యకాపరమేశ్వరి ఆలయంలో వివిధ రకాల బతుకమ్మలు



డిచ్‌పల్లి ఖిల్లా గ్రామంలో ..



డిచ్‌పల్లి మండల కేంద్రంలో ..



గాయత్రి నగర్‌లో..



కొలిప్యాక్‌లో ..



వినాయక్‌నగర్‌లో ..



ముల్లంగిలో...



సిరికొండ చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న వీడీసీ సభ్యులు



బీఆర్‌ఎస్ నాయకురాలు గడ్డం సుమన

బతుకమ్మతో మంచాల శ్రీలక్ష్మి, డాక్టర్ శరణ్య

బొబ్బిలి వీధిలో.. కృతి

రఘునాథ చెరువు వద్ద బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్





నగరంలోని బోర్గాం(పి)లో..



బోర్గాం(పి) బతుకమ్మ వేడుకలో మహిళలు



నాందేవ్‌వాడలోని సాయిబాబా ఆలయం వద్ద..



దుబ్బ గిరిరాజ్ కాలేజీ వద్ద..

మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి



వాకథాన్‌లో పాల్గొన్న డీసీపీ బస్వారెడ్డి, వైద్యులు

నిజామాబాద్ నాగారం: ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి అన్నారు.వరల్డ్ హార్ట్ డే సందర్భంగా సోమవారం మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో రుక్మిణి ఛాంబర్స్ నుంచి ఖిల్లా చౌరస్తా వరకు 2కే వాకథాన్‌ను నిర్వహించారు.ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు.ఇలాంటి వాక్‌లు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడానికి ఉపయోగపడతాయన్నారు.కార్డియాలజిస్టులు సదానంద రెడ్డి, సందీప్‌రావులు మాట్లాడుతూ నిద్రలేమి, ఫిజికల్ యాక్టివిటీ తగ్గిపోవడంతో యువతలో గుండె సమస్యలు పెరుగుతున్నాయి. కార్యక్రమంలో డాక్టర్లు జగదీష్ చంద్ర బోస్, వారిస్ అలీ, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవన విధానం అలవర్చుకోవాలి

ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన విధానం అలవర్చుకోవాలని కార్డియాలజిస్టు, రొటేరియన్ సందీప్ రావు పేర్కొన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నగరంలోని సత్యా ఒకేషనల్ జూనియర్ కాలేజీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పౌష్టిక ఆహారం తీసుకోవాలని, వ్యాయామం చేయాలని, రెగ్యులర్ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పాకాల నరసింహారావు, క్లబ్ సెక్రటరీ గంజి రమేష్, సభ్యులు చంద్రశేఖర్, గిరిష్ కుమార్, గౌరీ శంకర్, ప్రిన్సిపల్, లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

సరస్వతిమాతా విగ్రహప్రతిష్ఠాపన



మోపాల్: మండలంలోని న్యాల్‌కల్ ప్రాథమిక పాఠశాలలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూల నక్షత్రం సందర్భంగా సరస్వతీమాతా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈవో గేమ్‌సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు భక్తి భావన పెంపొందించుకోవాలని సూచించారు. ఎంపీవో కిరణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు కొట్టూరు దేవిదాస్, పంచాయతీ కార్యదర్శి మల్లేషం, విగ్రహ దాత గంగామణి దంపతులు, వీడీసీ చైర్మన్ కిరణ్ రావు, గ్రామస్తులు శ్రీధర్, ఏఏపీసీ చైర్మన్ సునీత, ఉపాధ్యాయులు పోసాని, శారదా, మాధవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి భూమిపూజ

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు కాంగ్రెస్ నాయకులు భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ షాదుల్లా, రామకృష్ణ, న్యాసరాజేశ్వర్, డాక్టర్ లింబాద్రి, శక్కరికొండ సాగర్, దేవేందర్, పంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పసుపు బోర్డు చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

సుభాష్‌నగర్: జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి జన్మదినం పురస్కరించుకుని బీజేపీతోపాటు వివిధ పార్టీల నాయకులు సోమవారం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ ధర్మపురి అర్వింద్‌తోపాటు ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్‌రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ రాష్ట్ర నాయకులు కలిసి, ఫోన్ల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. గంగారెడ్డి దంపతులు మామిడిపల్లిలోని అపురూప వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ నాయకులు న్యాలం రాజు, ఆకుల శ్రీనివాస్, తారక్ వేణు, ఇప్పకాయల కిషోర్, సంగం అనిల్‌కుమార్, కార్యకర్తలు పుష్పగుచ్ఛమిచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభ దిగ్విజయం

నిజామాబాద్ సిటీ: ఏఐటీయూసీ రాష్ట్ర 2వ మహాసభను విజయవంతం చేయడానికి కృషిచేసిన కార్మికులకు, అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ఏఎంసీలో శ్రద్ధానంద్ గంజిలోని ఏఐటీయూసీ కార్యాలయంలో కృతజ్ఞతా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓమయ్య మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా వై.ఓమయ్య, అధ్యక్షుడిగా మునీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.బాలరాజ్, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పరుశురాం, కార్యవర్గ కమిటీ సభ్యులుగా శ్రీనివాస్‌గౌడ్, బాలాంజనేయులు, శ్రీహరి, సుధాకర్ గౌడ్, అనసూయ, నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఓమయ్య తెలిపారు.



మాట్లాడుతున్న ఓమయ్య



పెద్దవాల్గోట్‌లో యజ్ఞంలో పాల్గొన్న భక్తులు



మనోహరాబాద్ గ్రామంలో...

సరస్వతీ నమోస్తుతే..

సిరికొండ/నిజామాబాద్ రూరల్/జక్రాన్ పల్లి : దుర్గామాత మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం సరస్వతి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా యజ్ఞం, కుంకుమార్చన పూజలు చేశారు. నిర్వాహకులు అన్నదానం చేపట్టారు.



పెద్దబజార్‌లో సరస్వతి మాత అలంకరణలో...



మనోహరాబాద్ గ్రామంలో...

గుంతల రోడ్డుకు మరమ్మతులు

సిరికొండ: మండల కేంద్రం నుంచి చీమన్‌పల్లి వెళ్లే మార్గంలో గుంతలకు చీమన్‌పల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. అంగడీ బజార్, హనుమాన్ ఆలయం వద్ద కల్వర్టుల వద్ద ధ్వంసమైన రోడ్డుపై మొరం పోసి చదును చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏనుగు రాజేందర్‌రెడ్డి, బుక రాజు, గోపాల్, తిరుమల్, సుదర్శన్, గంగాధర్, రాజేందర్, రఘు, అనిల్, రవి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

బీజేపీ నాయకుల స్వచ్ఛ భారత్

సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు గ్రామంలో సేవా పక్వాడలో భాగంగా బీజేపీ నాయకులు స్వచ్ఛ భారత్ సోమవారం నిర్వహించారు. జంబి గద్దె వద్ద పరిసరాలను శుభ్రం చేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్, బెల్దారి బొర్రన్న, బాలయ్య, గంగాధర్, గంగారెడ్డి, లింబాద్రి, రవి, చిన్న బాలయ్య, ఇజాప రవి తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కేశ వేణు

నిజామాబాద్ సిటీ: హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్‌నాయకులకు బాధ్యతలు అప్పగించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశ వేణును సైతం ఎన్నికల ప్రచార బాధ్యతలు అప్పగించారు. సోమాజిగూడ ఏరియాను అప్పగించినట్లు తెలిపారు. ఎన్నికలు అయ్యేవరకు కేశ వేణు హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.

భవానీ స్వాముల సేవలో అర్బన్ ఎమ్మెల్యే

సుభాష్‌నగర్: నగరంలోని శ్రద్ధానంద్ గంజ్‌లో సోమవారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన భవానీ స్వాముల మహా అన్నప్రసాదం, పూజా కార్యక్రమాలకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ దంపతులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేసి, మాతా ఆశీర్వాదంతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం భవాని స్వాములకు ఎమ్మెల్యే స్వయంగా అన్నప్రసాదాలను వడ్డించారు. నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కమల్ కిషోర్ ఇనానీ, కార్యదర్శి మారుతీ మల్లేష్, నాయకులు మాస్టర్ శంకర్, నాగోళ్ల లక్ష్మీనారాయణ, మండలాల అధ్యక్షులు, భవానీ స్వాములు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



దుర్గామాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ దంపతులు

రైటర్ రాజుకు జాతీయ ప్రతిభా పురస్కారం



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ తెలుగు అధ్యయన శాఖ విద్యార్థి, యువ రచయిత, కవి రైటర్ రాజు 'యువ సాహితీ కిరీటి ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్ బిర్లామందిర్ భాస్కర ఆడిటోరియంలో శ్రీ శ్రీ కళావేదిక, ప్రపంచ తెలుగు-సంస్కృతి వేదిక, అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు రైటర్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సాహితీ పట్టాభిషేక మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్యంలో రైటర్ రాజు రాసిన కవితలు, వ్యాసాలు చేస్తున్న కృషిని గుర్తిస్తూ యువ సాహితీ కిరీటీ జాతీయ ప్రతిభా పురస్కారం అందజేశారు. శ్రీశ్రీ కళావేదిక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్, సభ్యులు రైటర్ రాజుకు ప్రశంసాపత్రం అందజేసి శాలువా, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. అనంతరం రాజు 'తెలుగు భాష గొప్పతనం' శీర్షికతో కవితాగానం చేశారు.